కొత్త ఓటర్ల నమోదుకు 4 పర్యాయాలు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో ఏడాదికి 4 పర్యాయాలు ఓటర్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలో పేరు నమోదుకు జనవరి ఒకటిని మాత్రమే క్వాలిఫైయింగ్ తేదీగా పరిగణించేవారు. దీంతో చట్ట సవరణకు ప్రభుత్వం నిర్ణయించగా, గత ఫిబ్రవరిలో అసెంబ్లీలో సవరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. తాజా సవరణతో ఏడాదికి నాలుగు క్వాలిఫైయింగ్ తేదీలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతియేటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెలల్లో ఒకటిన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో నమోదుకు అవకాశం కల్పించారు. దీనివల్ల జనవరి 2 తర్వాత 18 ఏళ్లు నిండిన యువత ఏడాది పాటు వేచి చూడాల్సిన అవసరం లేదు. తదుపరి క్వాలిఫైయింగ్ తేదీ నాటికి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. పార్లమెంటు, అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల తరహాలోనే ఇక పంచాయతీ ఎన్నికల్లో కూడా ఒకే విధమైన ఓటరు జాబితా విధానం అమల్లోకి రానుంది. ఈ సవరణ ఈ నెల 25వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీనికి సంబంధించి గెజిట్‌లో ప్రచురణకు ముద్రణా శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
తేది : 16.09.2026
www.apeprocurement.gov.in
DIPRNo.21613/CL/ADVT/1/1/2021-22

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
అనుబంధం- IV-A
ఇ-వేలం కమ్ అమ్మకం కొరకు ప్రజా ప్రకటన (అనుబంధం - IV-A) (నియమం 8(6))
www.bankeauctions.com

పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన

'పీఠికాపుర వనం' శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- డిప్యూటీ సిఎం సమక్షంలో జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే వరుపుల

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోమవారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన జిల్లాకు వచ్చారు. మొదటి రోజు పర్యటన మొత్తం అభివృద్ధి పనులకే కేటాయించారు. తొలుత పిఠాపురం మండలం ఫక్రుద్దీన్ పాలెంలో రూ.73 లక్షలతో ఆధునీకరించిన మైసమ్మ చెరువు, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. అనంతరం పిఠాపురం పట్టణంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో అభివృద్ధి చేసిన 'పీఠికాపుర వనం'ను ప్రారంభించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పలు భద్రతా ఆంక్షలు విధించారు. దీంతో ఆయనను కలిసేందుకు వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. సొంత పార్టీ కార్యకర్తలకు సైతం పవన్‌ను కలిసే అవకాశం లేకపోవడంపై జనసేన శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. తమ సమస్యలను నేరుగా డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభిస్తుందని ఆశించిన పలువురు ప్రజలు అర్జీలతో వచ్చారు. పోలీసుల ఆంక్షలతో వారు కలవకుండానే వెనుదిరిగారు.

జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. పవన్ కల్యాణ్ ఆయనను కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దాపురం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సామర్లకోట మాజీ మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడనంపై అప్రమత్తం

- ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధం
- హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న రెండు రోజుల్లో తీవ్ర వాయుగుండంగా బలపడి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, ఇతర ఉన్నతాధికారులతో సోమవారం అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఒడిశాలోనూ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వంశధార, నాగావళి నదుల ప్రవాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఒడిశా సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను 24 గంటలూ అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిత్యావసరాలు, వైద్య సేవలు, ఇతర అత్యవసర సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.

తీర, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రతను బట్టి ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అనిత సూచించారు. పొంగిపొర్లే వాగులు, ప్రమాదకర కాజ్‌వేలు, ముంపు ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాణనష్టం జరగకుండా ప్రమాదకర ప్రాంతాల్లో వాహనాలు, ప్రజల రాకపోకలను నియంత్రించాలన్నారు. తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. చెట్లు, భారీ హోర్డింగ్స్, పాతబడిన, శిథిలావస్థలో ఉన్న ఇళ్ల వద్ద ఉండొద్దన్నారు. ప్రభుత్వ సూచనలను ప్రజలు పాటిస్తూ.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రూప్–1 జవాబు పత్రాలపై ఆధారాలివ్వాలి

- రిజిస్ట్రార్‌కు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

గ్రూప్–1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని సిట్ నివేదికల్లో పేర్కొనడానికి ఆధారమైన డాక్యుమెంట్లను అప్పీలుదారులకు అందించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జుడీషియల్)ను ఆదేశించింది. సిట్ ప్రాథమిక, తుది నివేదికల మధ్య వ్యత్యాసాలున్నాయని అప్పీలుదారుల తరఫున సీనియర్ న్యాయవాది సివి మోహన్‌రెడ్డి.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆధారాలను పరిశీలిస్తే సమర్థవంతమైన వాదనలు వినిపించేందుకు వీలుంటుందని తెలిపారు. దీంతో ఆధారాలు, డాక్యుమెంట్లను అప్పీలుదారులకు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసి, ఆ రోజు పూర్తిస్థాయి వాదనలు వింటామని స్పష్టం చేసింది. జస్టిస్ దొనడి రమేష్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గ్రూప్–1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని సింగిల్ జడ్జి 2024 మార్చి 13న ఆదేశించారు. దీనిపై ఏపిపిఎస్‌సితో పాటు ఉద్యోగాలు పొందిన, పొందని అభ్యర్థులు అప్పీళ్లు దాఖలు చేశారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సిఐడి డిజి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసిన ధర్మాసనం ఆదేశాల మేరకు దర్యాప్తు జరిగింది. సిట్ ప్రాథమిక, తుది నివేదికలను కోర్టుకు సమర్పించింది.

IN THE COURT OF 4TH ADDITIONAL SENIOR CIVIL JUDGE, BANGALORE RURAL DISTRICT, AT BANGALORE
O.S. No. 676/2011
SUMMONS TO DEFENDANTS U/O 5 RULE 20 OF CPC
SUIT SCHEDULE PROPERTY

CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED
Corporate Office: Chola Crest, Super B, C54 & C55, 4, Thiru Vi Ka Industrial Estate, Guindy, Chennai-600 032, T.N.

DEMAND NOTICE

UNDER THE PROVISIONS OF THE SECURITIZATION AND RECONSTRUCTION OF FINANCIAL ASSETS AND ENFORCEMENT OF SECURITY INTEREST ACT, 2002 ("the Act") AND THE SECURITY INTEREST (ENFORCEMENT) RULES, 2002 ("the Rules")

The undersigned being the Authorized Officer of Cholamandalam Investment and Finance Company Ltd. (the Secured Creditor) under the Act and in exercise of the powers conferred under Sec. 13(12) of the Act read with Rule 3 issued Demand Notice(s) under Sec. 13(2) of the Act, calling upon the following borrower(s) to repay the amount mentioned in the respective notice(s) within 60 days from the date of receipt of the said notice. The undersigned reasonably believes that borrower(s) is / are avoiding the service of the Demand Notice(s), therefore the service of notice is being affected by affixation and publication as per Rules. The contents of Demand Notice(s) are extracted herein below :-

Sr. No.	Name & Address of the Borrower/s & Co-Borrower/s	Loan Amt.	Dt. of Demand Notice & O/s. Amt.	Description of the Property / Secured Asset
1	Loan A/C. No(S). : HL22NAN000086495 1. Mr. Mrs. Katika Basha 2. Mr. Mrs. Katike Reshma 3. Mr. Mrs. Katike Sameer Add For Sr. No. 1, 2 & 3 :- Hno 7-82-N4, Nadigadda, Nandyal, Kurnool, Andhra Pradesh, Near Kankayaparameswari School, Kurnool, Andhra Pradesh - 518501 Add For Sr. No. 1, 2 & 3 : Ward No. 07, 1682/C, 1683/1, Nabi Nagar Nandyal Mplty Nandyal Nandyal Andhra Pradesh-518501	Rs. 30,00,000/-	09.09.2026 Rs. 29,96,150/- (Rupees Twenty Nine Lakhs Ninety Six thousand One Hundred and Fifty Only) 09.09.2026	Sy.No.1682/C & 1683/1, Extent : 86.39 Sq.yards, situated in 7th ward, Nandyal Municipality, Nandyal District, Nandyal Sub-District, Andhra Pradesh, BOUNDARIES: EAST: Katuva, WEST: 20 Feet wide Road, NORTH: 20 Feet Wide Road, SOUTH: Below Item No.2 Property

The borrower(s) are hereby advised to comply with the Demand Notice(s) and to pay the demand amount mentioned therein and hereinabove within 60 days from the date of this publication together with applicable interest, additional interest, bounce charges, cost and expenses till the date of realization of payment. The borrower(s) may note that Cholamandalam Investment and Finance Company Ltd. is a secured creditor and the loan facility availed by the Borrower(s) is a secured debt against the immovable property / properties being the secured asset(s) mortgaged by the borrower(s). In the event borrower(s) are failed to discharge their liabilities in full within the stipulated time, The Secured Creditor shall be entitled to exercise all the rights U/s. 13(4) of the Act to take possession of the secured assets(s) including but not limited to transfer the same by way of sale or by invoking any other remedy available under the Act and the Rules thereunder and realize payment. The Secured Creditor is also empowered to ATTACH AND / OR SEAL the secured assets(s) before enforcing the right to sale or transfer. Subsequent to the Sale of the secured assets(s), the Secured Creditor also has a right to initiate separate legal proceedings to recover the balance dues, in case the value of the mortgaged properties is insufficient to cover the dues payable to the Secured Creditor. This remedy is in addition and independent of all the other remedies available to the Secured Creditor under any other law.

The attention of the borrower(s) is invited to Section 13(8) of the Act, in respect of time available, to redeem the secured assets and further to Section 13(13) of the Act, whereby the borrower(s) are restrained / prohibited from disposing of or dealing with the secured asset(s) or transferring by way of sale, lease or otherwise (other than in the ordinary course of business) any of the secured asset(s), without prior written consent of the Secured Creditor and non-compliance with the above is an offence punishable under Section 29 of the said Act. The copy of the Demand Notice is available with the undersigned and the borrower(s) may, if they so desire, can collect the same from the undersigned on any working day during normal office hours.

Place : Nandyal, Andhra Pradesh
Date : 09.09.2026

Sd/-
Authorized Officer
For Cholamandalam Investment and Finance Company Limited

ఆసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
CIN-U65999MH2002PLC134884, వెబ్‌సైట్: https://auction.arcil.co.in
డిమాండ్ నోటీసు

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
తేది: 22 సెప్టెంబర్, 2026
Reg. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
pg.ethnicagros@gmail.com